# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# మెదక్

శనివారం 25 నవంబర్ 2023 | SATURDAY, NOVEMBER 25, 2023 | MEDAK | పేజీలు PAGES : 12




చిన్నశంకరంపేట మండలం ధర్పల్లి గ్రామంలో మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి నిర్వహించిన ఎన్నికల ప్రచాంలో పాల్గొన్న మహిళలు

కాంగ్రెసోళ్లు ఇచ్చింది

*3 గంటల కరెంట్‌తో భూములన్నీ బీళ్లే..*

## దొంగ కరెంటే...



- కాంగ్రెస్ పాలనలో కరెంట్ ఎప్పుడు వస్తుందో పోతుందో తెలియని దుస్థితి
- 3 గంటల కరెంటుతో రైతుకు కన్నీళ్లు
- 10హెచ్‌పీ మోటర్లు పెడితే రైతు బతుకు ఆగమే..
- కాంగ్రెస్ వస్తే... సాగు ఖతం
- కాంగ్రెస్‌కు ఓటెయ్యమంటున్న రైతాంగం
- 24 గంటల కరెంటు ఇస్తున్న బీఆర్ఎస్‌కే మా మద్దతు

మధ్య పేజీల్లో..

**వ్యవసాయానికి** కాంగ్రెస్ ప్రభుత్వం 6గంటల కరెంటును రెండు, మూడు షిఫ్ట్‌ల్లో ఇచ్చేది. అది ఎప్పుడు వస్తుందో పోతుందో తెలియకపోయేది. రైతులు అందుకే దొంగ కరెంట్ అని పిలిచేవారు. కరెంట్ సరిగ్గా రాకపోవడంతో పంటలు అంతంతమాత్రంగానే పండేవి. మోటర్లు కాలిపోవడం, ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోవడం, రైతుల ఆందోళనలు,రైతు ఆత్మహత్యలు నిత్య కృత్యంగా జరిగేవి. ఇప్పుడు పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి మూడు గంటల కరెంటు సరిపోతుందని, 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని చెబుతుంటే మళ్లీ పాత రోజులు వస్తాయని జిల్లా రైతులు ఆందోళన చెందుతున్నారు. మళ్లీ ఇప్పుడు మూడు గంటల కరెంటు చాలని అంటున్న కాంగ్రెస్ నేతలపై మండిపడుతున్నారు. సీఎం కేసీఆర్ ఇస్తున్న 24 గంటల కరెంటు, ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ధరణి పోర్టల్ వంటివి బాగున్నాయని రైతులు పేర్కొంటున్నారు. *- మెదక్, నవంబర్ 24 (నమస్తే తెలంగాణ)*



## కాంగ్రెస్ పార్టీని బొందపెట్టాలి

- 24 గంటల కరెంటు ఇస్తున్న బీఆర్ఎస్‌కు పట్టం గట్టాలి
- 3 గంటల కరెంటు కావాలా.. ప్రజలు ఆలోచించాలి
- ఆగం కావద్దు.. ఆలోచించి ఓటు వేయాలి
- కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దు
- కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు కష్టాలు
- మైనంపల్లి మెదక్ ప్రజలకు చేసిందేమీ లేదు
- ఆడబిడ్డగా మరోసారి ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా..
- చిన్నశంకరంపేట మండలంలో మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి

11

**ఆడబిడ్డగా** మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తా. ప్రజల మధ్య ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేశా. బీఆర్ఎస్‌కు ఓటేస్తే తెల్లరేషన్ కార్డున్న వారందరికీ సన్నబియ్యం సరఫరా చేస్తాం. రుణమాఫీ, రైతుబంధును అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీని ఈ ఎన్నికల్లో బొందపెట్టాలి అని మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చిన్నశంకరంపేట మండలంలోని గవ్వలపల్లి గిరిజన తండా, కొర్విపల్లితండా, బంటికుంట, గిరిజన తండా, పేటగడ్డ ధర్పల్లి, అగ్రహారం గవ్వలపల్లి, కొర్విపల్లి గ్రామాల్లో మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. గ్రామగ్రామాన ప్రజలు పద్మాదేవేందర్‌రెడ్డికి బ్రహ్మరథం పట్టారు. *- చిన్నశంకరంపేట, నవంబర్ 24*

## అభివృద్ధికి పట్టం కట్టాలి

- ప్రతిపక్షాల మాయమాటల నమ్మొద్దు
- సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శం
- హ్యాట్రిక్ సాధించనున్న సీఎం కేసీఆర్
- నర్సాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి

12

**ఎన్నికల సమయంలో** ప్రతిపక్ష నాయకులు మాయమాటలు చెప్పి ఓట్లు దండుకోవడానికి వస్తున్నారని, అలాంటి వారితో జాగ్రత్తగా ఉండాలని, అభివృద్ధి చేస్తున్న పార్టీకి పట్టం కట్టాలని నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం హత్నూర మండలం రొయ్యపల్లి, శేర్కాన్‌పల్లి, నాగారం, కొత్తగూడెం, రెయింన్లగూడ, వడ్డెపల్లి, చింతల్‌చెరు, రెడ్డిపాలెం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. *- హత్నూర, నవంబర్ 24*



హత్నూర మండలం ఎల్లమ్మగూడలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి



వడ్డెపల్లి గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డికి నమస్కారం చేస్తున్న మహిళ



బొడ్మట్‌పల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న చంటి క్రాంతి కిరణ్

3

## కాంగ్రెస్‌కు ఓటేస్తే చీకటి రాజ్యమే

కాంగ్రెస్ నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మొద్దు

- ప్రజా సమస్యలు పరిష్కరించేది కేసీఆర్ సర్కారే
- అందోల్ బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్

## 100 శాతం ఓటింగే లక్ష్యం

- అర్హులంతా స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి
- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

10